రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 82. పార్వతినందన గజాననా

ప॥ పార్వతినందన గజాననా

పరమదయాకర గజాననా ॥పార్వతి॥

చ॥1 సిద్ధిబుద్ధి ప్రదాయకా

సన్నుతి చేతును వినాయకా

త్రిశక్తి రూపిణి అంబిక ఒడిలో

అద్భుత శిశువు గజాననా ॥పార్వతి॥

చ॥2 త్రినేత్రుని వరప్రసాదివి

గుజ్జురూపాన గణపతివి

అక్షయ విద్యల కాదిదేవుడివి

ధూర్జటి నందన ప్రథమ పూజితా

శుభముల నీయుము సర్వవందితా! ॥పార్వతి॥